రూ.4కోట్లతో మండలాన్ని అభివృద్ధి చేశా

- జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ
- పలు అభివృద్ధి పనులు ప్రారంభం

కొలనూర్ గ్రామంలో సొసైటీ ఆవరణలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ

కోనరావుపేట, జూలై 2 : మండలానికి సుమారుగా రూ.4కోట్ల జడ్పీ నిధులను కేటాయించి అభివృద్ధి చేశానని జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. కోనరావుపేట మండలంలోని రామన్నపేటలో విలేజ్ కమ్యూనిటీ హాల్, అంబేద్కర్ సంఘానికి ప్రహరీ నిర్మాణం, మహిళా సంఘానికి కాంపౌండ్ వాల్, కొలనూర్ సింగిల్ విండో సొసైటీకి కాంపౌండ్ వాల్, కోనరావుపేటలో సొసైటీకి కాంపౌండ్ వాల్‌కు రూ.50లక్షలు కేటాయించి నిర్మించగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మండల ప్రజల సహకారంతో జడ్పీ చైర్‌పర్సన్‌గా గెలిచి మండలాభివృద్ధికి శాయశక్తులా కృషి చేశానని తెలిపారు. ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని పేర్కొన్నారు. ఇక్కడ ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్యగౌడ్, సింగిల్ విండో చైర్మన్లు సంకినేని రామ్మోహన్‌రావు, బండ నర్సయ్య, వైస్‌చైర్మన్లు కాశవేని మహేశ్‌యాదవ్, అనుపాటి భూంరెడ్డి, సీఈవోలు రాజేశం, కేశవులు, నాయకులు న్యాలకొండ రాఘవరెడ్డి, రమేశ్‌రెడ్డి తదితరులున్నారు.

పారదర్శకంగా సేవలందించాలి

- జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు రాంచందర్

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వీ రాంచందర్

రాజన్న సిరిసిల్ల, జూలై 2 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేస్తూనే.. పారదర్శకంగా ప్రజలకు సేవలందించాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వీ రాంచందర్ అధికారులకు సూచించారు. బాధితులకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిహారం సకాలంలో అందేలా చూడాలని ఆదేశించారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎస్పీ అఖిల్‌మహాజన్, జాతీయ ఎస్సీ కమిషన్ సంచాలకుడు సునీల్ కుమార్‌బాబు, రీసర్చ్ అధికారి వరప్రసాద్‌తో కలిసి వివిధ శాఖల అధికారులతో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై సమీక్షించారు. జిల్లా ప్రజలకు అందిస్తున్న విద్య, వైద్యం, రుణాలు, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతోపాటు అట్రాసిటీ కేసుల వివరాలను కలెక్టర్ వివరించారు. ఈసందర్భంగా రాంచందర్ మాట్లాడుతూ, సంక్షేమ పథకాలు శాఖల వారీగా పకడ్బందీగా అమలు చేయాలని, అర్హులను మాత్రమే ఎంపిక చేసి, వారికే లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ నియామకాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను కట్టుదిట్టంగా పాటించాలని సూచించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం నుంచి ఎస్సీలకు రావాల్సిన హక్కులన్ని సకాలంలో వస్తున్నాయా.. లేదా?అని తెలుసుకోవడానికే అధికారులతో సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. 1954, 55 నుంచి అసైన్డ్ భూముల పట్టాల గురించి రెవెన్యూ అధికారులతో చర్చించామన్నారు. 2018లో జరిగిన గొడవల కారణంగా ఎస్సీల కోసం తీసుకొచ్చిన 2018ఏ యాక్ట్‌ని బలపరిచే విధంగా పోలీసులకు ఆదేశాలు జారీచేశామన్నారు.

నేరెళ్ల బాధితులకు న్యాయం చేస్తాం

దేశంలో ఎక్కడైనా ఎస్సీలకు అన్యాయం జరిగితే వారి వెనుక ఎస్సీ కమిషన్ ఉందన్న ధైర్యంతో ఉండాలన్నారు. కాగా నేరెళ్ల బాధితులకు జరిగిన అన్యాయంపై ఆయన స్పందించారు. బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించడంతో తాను దివ్యాంగుడిగా మారిపోయానంటూ బాధితుడు ఈశ్వర్ గోడు వెల్లబోసుకోగా, కమిషన్ తప్పకుండా చర్యలు తీసుకుంటుందని ఆయన చెప్పారు. సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వినోద్‌కుమార్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రమేశ్, రాజేశ్వర్, తహసీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

రామకృష్ణకు పరామర్శ

వేములవాడ, జూలై 2: జిల్లా బీజేపీ అధ్యక్షుడు రామకృష్ణను మంగళవారం జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ ఆయన నివాసంలో పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురైన రామకృష్ణను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బీజేపీ నాయకుడు కుమ్మరి శంకర్ తదితరులున్నారు.

ఎర్రవెల్లిలోలో మంగళవారం ఆత్మీయ సమావేశం అనంతరం జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణకు జ్ఞాపిక అందజేస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

బోనాల మహోత్సవం

ఎల్లమ్మ తల్లికి మొక్కుతున్న బీఆర్ఎస్ వేములవాడ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, నాయకుడు మనోహర్ రెడ్డి, కౌన్సిలర్లు

వేములవాడ, జూలై 2: వేములవాడ పట్టణంలో మహాలక్ష్మి వీధిలోని గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ తల్లి, బద్ది పోచమ్మ బోనాల మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, వైస్ చైర్మన్ బింగి మహేశ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, కౌన్సిలర్లు మారం కుమార్, సిరిగిరి రామ్‌చందర్, నిమశెట్టి విజయ్, మాజీ సెస్ డైరెక్టర్ రాజు, కొండ కనుకయ్య తదితరులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఇక్కడ గౌడ సంఘం నాయకులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, నేరెళ్ల శ్రీధర్ గౌడ్, గొడిశెల శ్రీనివాస్ గౌడ్ తదితరులున్నారు.

చల్మెడ పరామర్శ

వేములవాడ, జూలై 2: వేములవాడ పట్టణ బీఆర్ఎస్ నాయకుడు మైలారం రాము తల్లి మైలారం లక్ష్మికి ఇటీవల కంటి శస్త్ర చికిత్స జరిగింది. మంగళవారం బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆమెను పరామర్శించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవిరాజు, సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి, కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, గోలి మహేశ్, మారం కుమార్, జోగిని శంకర్, సీనియర్ నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్, సుంకపాక రాజు, ప్రేమ్ చారి, గొస్కుల రవి, రఫిక్, ఉమర్ ఉన్నారు.

ప్రజా సేవతోనే గుర్తింపు

- కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు

ఎంపీపీ వంగ కరుణను సన్మానిస్తున్న కొండూరి రవీందర్‌రావు

గంభీరావుపేట, జూలై 2: తాము అందించిన సేవలే గుర్తింపునిస్తాయని కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ, ఎంపీటీసీల ఆత్మీయ వీడ్కోలు ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్య అతిథిగా కొండూరి రవీందర్‌రావు హాజరై మాట్లాడారు. పదవులు శాశ్వతం కాదని, చేసిన సేవతో ప్రజలకు చిరస్థాయిలో గుండెల్లో నిలిచిపోవాలన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు సమష్టి సహకారంతో ప్రజలకు చేరవేస్తూ మెరుగైన సేవలు అందించామని ఎంపీపీ వంగ కరుణ అన్నారు. కేటీఆర్ సహకారంతో మండలాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు. అనంతరం ఎంపీపీ వంగ కరుణతోపాటు ఎంపీటీసీలను కొండూరి సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, సెస్ డైరెక్టర్ గొరెనేని నారాయణరావు, వైస్ ఎంపీపీ దోసల లత, ఎంపీడీవోలు రాజేందర్, శ్రీనివాస్, బీఆర్ఎస్, కాంగ్రెస్ మండలాధ్యక్షులు పాపాగారి వెంకటస్వామిగౌడ్, హమీద్, సింగిల్ విండో వైస్‌చైర్మన్ ఎర్ర రామాంజగౌడ్, నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్‌రెడ్డి, లింగన్నగారి దయాకర్‌రావు, కమ్మరి రాజారాం, కొమిరిశెట్టి తిరుపతి, కొత్తింటి హన్మంతరెడ్డి, రాగుల అంజిరెడ్డి, పిట్ల వెంకటి, విశ్రాంత ఎంపీడీవో సురేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఒకరి ఆత్మహత్య

ఇల్లంతకుంట, జూలై 2 : పత్తికుంటపల్లి గ్రామానికి చెందిన గుడిసె బాలమల్లు మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన ప్రకారం.. బాలమల్లు అప్పులు చేసి ఇద్దరు కూతుళ్ల వివాహం చేశాడు. మద్యానికి బానిసకాగా, తరచూ ఇంట్లో గొడవలు జరిగేవి. మూడు రోజుల క్రితం భార్యను కొట్టగా హైదరాబాద్‌లో ఉన్న కుమారుడి వద్దకు వెళ్లింది. మంగళవారం ఇంట్లో ఒంటరిగా ఉన్న బాలమల్లు కిచెన్‌లోని రేకుల పైపుకు తాడుతో ఉరి వేసుకున్నాడు. గ్రామస్తులు చూసి కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. బాలమల్లు భార్య పోలీసులకు ఫిర్యాదు మేరకు ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. బాలమల్లుకు భార్య, ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు.

మద్యానికి బానిసై యువకుడు..

సిరిసిల్ల రూరల్, జులై 2: తంగళ్లపల్లి మండల నేరెళ్లకు చెందిన ఐతం అజయ్ (25) మద్యానికి బానిసై ఆత్మహత్య చేసుకున్నాడు. అజయ్ కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. మంగళవారం ఇంట్లో ఎవరూలేని సమయంలో చీరతో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లి విజయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ సుధాకర్ తెలిపారు.

ఎస్ఐపై ఎస్పీకి ఫిర్యాదు

బోయినపల్లి, జూలై 2 : ఎస్ఐపై బీజేపీ సీనియర్ నాయకుడు క్యాతం తిరుపతిరెడ్డి మంగళవారం ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఎస్ఐ వేధింపులకు గురిచేస్తున్నాడని ఆయన ఎస్పీకి ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. కోరెం గ్రామ శివారులోని కొండపోచమ్మ ఆలయం వద్ద ఉన్న సాయిరాం గ్రానైట్ కంపెనీ గ్రామ పంచాయతీ ఎన్వోసీ లేకుండా బ్లాస్టింగ్ చేసిన విషయమై ఇంతకముందు ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆ విషయంలో పోలీస్‌స్టేషన్‌కు వెళ్లగా ఏఎస్ఐ తన ఆధార్ కార్డు తీసుకుని బైండోవర్ కావాలన్నాడన్నాడు. అనంతరం మళ్లీ మూడు రోజులకు వచ్చి ఎస్ఐ కోరెంలో డీజే విషయంలో గొడవ పడి అక్రమంగా తనపై కేసు పెట్టారని తెలిపాడు. కోరెం గ్రానైట్ విషయంలో ఎస్పీకి ఫిర్యాదు చేయగా కోపం పెట్టుకుని తనపై అక్రమంగా కేసు నమోదు చేసి వేధింపులకు గురి చేస్తున్నాడని తెలిపారు. ఎస్ఐ నుంచి తనకు ప్రాణహాని ఉందని కాపాడాలని కోరాడు.

చోరీకి విఫల యత్నం

ఎల్లారెడ్డిపేట, జూలై 2 : ఓ ఇంట్లో మహిళ మెడలోంచి ఆభరణాల చోరీకి దొంగలు విఫలయత్నం చేశారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, మండల కేంద్రంలోని రెండో బైపాస్ సమీపంలో ఓ ఇంటిలో కుటుంబ సభ్యులు కిటికీ తెరిచి నిద్రిస్తున్నారు. మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిద్రిస్తున్న మహిళ మెడలోని బంగారు ఆభరణాలను కిటికీలోంచి కట్టెతో దొంగిలించే యత్నం చేశారు. మేలుకొన్న మహిళ కేకలు వేయడంతో దొంగలు పారిపోయారు. మంగళవారం ఆ ప్రాంతంలోని సీసీ కెమెరాల్లో రికార్డయిన దృశ్యాలను పోలీసులు పరిశీలించారు.

కొత్త చట్టం ప్రకారం కేసు

ఎల్లారెడ్డిపేట, జూలై 2: అనుమతికి మించి ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకున్నందుకు కొత్త చట్టం ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. మంగళవారం పోలీస్ స్టేషన్ ముందు వాహనాలు తనిఖీ చేస్తుండగా మల్లారెడ్డిపేటకు చెందిన గోనెల రాజు తన ఆటోలో 16 మంది ప్రయాణీకులను తీసుకెళ్తున్నాడు. ప్రమాదమని తెలిసి కూడా అనుమతికి మించిన ప్రయాణికులను ఆటోలో తీసుకెలుతున్నందుకు రాజుపై కొత్త చట్టం ప్రకారం కేసు నమోదు చేశామని ఎస్ఐ చెప్పారు.

పూర్తిస్థాయి ఈవోని నియమించాలి

వేములవాడ, జూలై 2: రాజన్న ఆలయానికి పూర్తిస్థాయి కార్యనిర్వహణ అధికారిని కేటాయించాలని ప్రభుత్వాన్ని వేములవాడ బీజేపీ పట్టణాధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు డిమాండ్ చేశారు. కోడెలు నిత్యం మృత్యువాత పడుతున్నా, పరిపాలన గాడి తప్పినా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని విమర్శించార్తు, పూర్తిస్థాయి అధికారులు నియమించకుంటే ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు

సిరిసిల్ల టౌన్, జూలై 2: వివేక వర్ధిని జూనియర్ కళాశాల 2023-24 ఇంటర్మీడియట్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం స్థానిక లహరి కల్యాణ మండపంలో జరిగింది. ఈ సందర్భంగా పూర్వ అధ్యాపకులను ఘనంగా సన్మానించి గత స్మృతులను నెమరేసుకున్నారు. కార్యక్రమంలో రంగారావు, వెంకటేశం, సామల శ్రీనివాస్, శ్రీధర్, రాజు, మురళి, కార్తీక్, దయాకర్, సిఖిందర్, ఓంకార్, సంకటి రాజు, విక్రమ్‌రెడ్డి, జ్యోతి, ప్రవీణ, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

కాపు సంఘం అధ్యక్ష కార్యదర్శులకు సన్మానం

జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులను సన్మానిస్తున్న రూరల్ కాపు పటేల్ సంఘం నాయకులు

వేములవాడ, జూలై 2: వేములవాడ పట్టణంలో మంగళవారం ఇటీవల ఎన్నికైన జిల్లా కాపు సంఘం అధ్యక్ష కార్యదర్శులను ఘనంగా సన్మానించారు. వేములవాడ రూరల్ గ్రామ పటేల్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు బోప్ప దేవయ్య, ప్రధాన కార్యదర్శి పొంచెట్టి శంకర్, జిల్లా ఉపాధ్యక్షుడు దుమాల శ్రీకాంత్, నామాల పోశెట్టి, కార్యనిర్వాహక కార్యదర్శి బాలయ్య, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి బొప్ప భిక్షపతి, సభ్యులు ఇప్పపూల లక్ష్మణ్, సోమినేని రాజును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వేములవాడ రూరల్ గ్రామ పటేల్ సంఘం అధ్యక్షుడు సారా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు సోమినేని బాలు, వెలిచాల మల్లేశం, సాయిని అంజయ్య, జంగిటి బాబు, నారాయణ, శంకర్, గోలి వెంకన్న, నర్సయ్య తదితరులున్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ శ్రీ చిట్టినేని మధుకర్‌రావు తండ్రి రంగారావు నివాసం సిరిసిల్ల గారు శ్రీకొండవేణి ప్రశాంత్ తండ్రి రాజయ్య నివాసం గోపాల్‌రావుపల్లె గ్రామము, తంగళ్ళపల్లి మండలము గారి నుండి వారి స్వంత మరియు వారి పేరున గల తాడురు రెవెన్యూ గ్రామము, లక్ష్మీపూర్‌లోని సర్వే నెం. 862/ఈ/3/1/2 లో విస్తీర్ణం 2-05 ఎకరాల భూమిని కొనుగోలు చేయుటకు ఒప్పందం కుదుర్చుకొని కొంత డబ్బు బయానగా ఇచ్చియున్నారు.

ఇట్టి భూమిపై ఎవ్వరికి ఎలాంటి అభ్యంతరాలు గాని హక్కులు గాని ఎలాంటి లావాదేవీలు గాని సంబంధం గాని ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన తేది నుండి వారం రోజులలో (7) రోజులలో ఈ క్రింద చూపిన అడ్రస్‌లో మీ వద్ద గల ఒరిజినల్ దస్తావేజులతో సంప్రదించగలరు. ఎలాంటి అభ్యంతరములు (7) రోజులలో రానిచో ఇట్టి భూమిపై ఎవ్వరికి ఎలాంటి సంబంధము లేదని భావించి నా క్లయింట్ రిజిస్ట్రేషన్ చేసుకోనును, (7) రోజుల తరువాత వచ్చిన అభ్యంతరములు స్వీకరించబడవు.

ఇట్లు: సం/- పాలమాకుల శ్రీకర్‌బాబు, అడ్వకేట్
సిరిసిల్ల. Emop No: TS/882/2015

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ, ఎంపీటీసీలను సన్మానిస్తున్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

అధికారులు సమన్వయంతో వ్యవహరించాలి

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

కోనరావుపేట, జూలై 2: అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ ప్రభుత్వ వారధిగా ప్రజలకు సేవలందించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచించారు. మండల కేంద్రంలో ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్యగౌడ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించగా హాజరై మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేయకుండా, బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అంతకుముందు అధికారులు నివేదిక చదివి వినిపించగా పలు శాఖల నివేదికలు సరిగా లేవని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎంపీటీసీల సేవలను అభినందిస్తూ వారిని శాలువాతో సన్మానించి జ్ఞాపికలను అందించారు. అనంతరం ఎమ్మెల్యేను కార్యదర్శులు సన్మానించా రు. ఇక్కడ ఎంపీపీ చంద్రయ్యగౌడ్, ఎంపీడీవో శశికళ, ఏవో వెంకట్రావమ్మ, వైస్ఎంపీపీ సుమలత, ఎంపీటీసీలు, కార్యదర్శులు, అధికారులున్నారు.

ఎంపీపీ, ఎంపీటీసీలకు సన్మానం చేస్తున్న అధికారులు

సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

- జడ్పీటీసీ గుగులోత్ కళావతి
- ఎంపీటీసీలకు సన్మానం

వీర్నపల్లి, జూలై 2 : సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జడ్పీటీసీ గుగులోత్ కళావతి అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మాలోత్ భూలా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశానికి హాజరై మాట్లాడారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం ఐదు సంవత్సరాల పదవీకాలం పూర్తి చేసిన ఎంపీపీ మాలోత్ భూలా, ఎంపీటీసీలను సన్మానించి, మెమెంటోలు అందించారు. ఇక్కడ ఎంపీడీవో సత్తయ్య, సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, నాయబ్ తహసీల్దార్ ఎల్సాని ప్రవీణ్, జడ్పీ కోఆప్షన్ చాంద్‌పాషా, ఎంపీవో నరేశ్‌కుమార్, బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు గుగులోత్ సురేశ్‌నాయక్, వివిధ శాఖల అధికారులున్నారు.

పంచాయతీ ఆవరణలో ఎంపీపీని సన్మానిస్తున్న గ్రామస్తులు

ఎంపీపీ వెంకటరమణారెడ్డికి సన్మానం

ఇల్లంతకుంట, జూలై 2 : మండలంలోని సోమారంపేట గ్రామస్తులు ఎంపీపీ ఊట్కూరి వెంకటరమణారెడ్డిని మంగళవారంపంచాయతీ ఆవరణలో శాలువా కప్పి సన్మానించారు. నేటితో ఎంపీపీ పదవీ కాలం ముగుస్తుండడంలో ఆయన గ్రామానికి అందించిన నిధులు, సేవలకు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ మాజీ సర్పంచ్ నర్సింహా రెడ్డి, కార్యదర్శి ప్రియాంక, నాయకులు సురేందర్ రెడ్డి, రాజు, గ్రామస్తులున్నారు.

అందరి సహకారంతో అభివృద్ధికి కృషి

- తంగళ్లపల్లి ఎంపీపీ పడిగెల మానస

సిరిసిల్ల రూరల్, జులై 2: తంగళ్లపల్లి మండల అభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేశామని ఎంపీపీ పడిగెల మానస అన్నారు. మంగళవారం తంగళ్లపల్లి మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ పడిగెల మానస అధ్యక్షతన ఆత్మీయ సన్మానం కార్యక్రమం జరిగింది. ఆమె మాట్లాడుతూ, మాజీ మంత్రి కేటీఆర్ సహకారంతో మండలంలోని గ్రామాల అభివృద్ధికి కృషి చేశామన్నారు. ఎంపీపీ పడిగెల మా నస, వైస్ఎంపీపీ అంజయ్యతోపాటు ఎంపీటీసీలను శాలువాలతో సన్మానించా రు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, వైస్ఎంపీపీ జంగిటి అంజయ్య, సింగిల్‌విండో చైర్మన్ బండి దేవదాస్‌గౌడ్, ఎంపీటీసీలు చెన్నమనేని వెంకట్రావు, కోడి అంతయ్య, కర్కబోయిన కుంటయ్య, ములిగె దుర్గప్రసాద్, రాగుల రాజిరెడ్డి, బైరినేని రాము, సిలువేరి ప్రసూన, పుర్మాణి కనకలక్ష్మి, నలువాల రేణుక, బుస్స స్వప్న, మీసాల కళ, గుగ్గిల్ల లావణ్య, ఎంపీవో జోగం రాజు, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, కార్యదర్శులు తదితరులున్నారు. కాగా, తంగళ్లపల్లి తొలి ఎంపీపీ పడిగెల మానస, వైస్ఎంపీపీ అంజయ్య, ఎంపీటీసీలను బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు

ఎంపీపీ మానస, ఎంపీటీసీలను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, నేతలు

గజభీంకార్ రాజన్న, మాజీ మండలాధ్యక్షుడు అంకారపు రవీందర్, మండల సర్పంచుల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు మాట్ల మధు, మండలాధ్యక్షుడు వలకొండ వేణుగోపాలరావు, మాజీ ఎంపీపీ పూసపల్లి సరస్వతితోపాటు నేతలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. వీరిలో పడిగెల రాజు, జక్కుల నాగరాజుయాదవ్, అంకారపు అనిత, మోర నిర్మల, కోడం సంధ్యారాణి, సద్ద రోజా, బండి జగన్, సిలువేరి చిరంజీవి,ఉమారాజు, పోచయ్య, లక్ష్మారెడ్డి, బుస్స లింగం, జక్కుల రవీందర్, కందుకూరి రామాగౌడ్‌తోపాటు తదితరులున్నారు.

దొడ్డి కొమురయ్య వర్ధంతిని విజయవంతం చేయండి

చందుర్తి, జూలై 2: ఈనెల 4న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించే దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలకు బడుగు బలహీన వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కురుమ సంఘం మండలాధ్యక్షుడు ఏనుగుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం చందుర్తి మండల కేంద్రంలో జిల్లా కురుమ సంఘం ఆధ్వర్యంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఇక్కడ జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు ఏనుగుల కనకయ్య, మాజీ సెస్ డైరెక్టర్ జడల శ్రీనివాస్, ప్యాక్స్ చైర్మన్ శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యుడు బత్తుల కమలాకర్, టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ కనకయ్య, మ్యాకల పరశురాములు ఉన్నారు.

ఆటో డ్రైవర్లకు అవగాహన

ఇల్లంతకుంట, జూలై 2 : మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఆటో డ్రైవర్లకు ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ మంగళవారం అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి ఆర్సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్ కలిగి ఉండాలన్నారు. మైనర్లు డ్రైవింగ్ చేయకూడదన్నారు. ప్రభుత్వ నిషేధిత పదార్థాలను రవాణా చేయవద్దని, ఓవర్ లోడుతో ఉన్నా ఫైన్ తప్పదని తెలిపారు. రోడ్డు నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలని పేర్కొన్నారు. ఇక్కడ పోలీస్ సిబ్బంది, ఆటోడ్రైవర్లున్నారు.

'ప్రొటోకాల్' వార్

- రెండు శాఖల అధికారుల మధ్య కొరవడిన సయోధ్య

బోయినపల్లి, జూలై 2: మండలంలో రెండు ప్రధాన శాఖల అధికారుల మధ్య సయోధ్య కొరవడింది. దీంతో అధికారులు, సిబ్బంది ప్రొటోకాల్ పేరిట ఇబ్బందిపడుతున్నారు. వివరాల్లోకి వెళ్తే.. ఇటీవల ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభమైన రోజు విలాసాగర్ పాఠశాలలో ప్రభుత్వ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరయ్యారు. ఈ సమావేశంలో ఒక శాఖ అధికారిని ముందుగా, మరో అధికారిని అనంతరం ఆహ్వానించారు. దీంతో వేదిక వద్దనే ప్రొటోకాల్ ప్రకారం ఎవరిని ముందు పిలువాలో కూడా తెలియదా అంటూ సదరు అధికారి సంబంధిత సిబ్బందిని మందలించినట్లు తెలిసింది. ఇటీవల మరో ప్రైవేట్ కార్యక్రమంలో కూడా ప్రొటోకాల్ వివాదం తలెత్తినట్లు తెలిసింది. ప్రొటోకాల్ ఘటనలతో ప్రోగ్రాంలు చేయడానికి అధికారులు, సిబ్బంది భయపడుతున్నారు. మరికొందరు అధికారులు మాత్రం జిల్లాస్థాయి నుంచి ప్రొటోకాల్ నివేదిక తెప్పించుకుంటే ఎలా ఉంటుందని ఆలోచిస్తున్నారు. ఏదేమైనా బుధవారం నుంచి ప్రజాప్రతినిధుల పదవీ కాలపరిమితి ముగిసిపోవడం.. మున్ముందు వచ్చే ప్రొటోకాల్ సమస్యతో అధికారులు ఆందోళన చెందుతున్నారు.

రైతులకు సకాలంలో ప్రభుత్వ పథకాలు అందించాలి

- జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు

సమావేశంలో మాట్లాడు